Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 73

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శనివారం 13-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రికలో ప్రతి ఆదివారము ప్రచురించుచున్న మహాభారతము తప్పక చదవండి!

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1, కలకత్తా-7.

కొత్తగూడెంలోనో, రామగుండంలోనో ఎరువులఫ్యాక్టరీ నిర్మాణం

విజయవాడవద్ద అసంభవమని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

సింద్రీకంటే పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ కట్టడానికి విదేశీ నిపుణులతో ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 12: 25 కోట్ల రూపాయలతో ఎరువుల ఫ్యాక్టరీ కట్టడానికి అవసరమైన పథకాన్ని తయారు చేయడానికి విదేశీ కంపెనీ తాలూకు కెమికల్ ఇంజినీర్లను పిలిపించి పరిశీలన చేయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫ్యాక్టరీ కొత్తగూడెంలోనూ రాజగుండంలోనూ కడతారు; విజయవాడవద్ద కట్టకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రభుత్వప్రతినిధి పత్రికావిలేఖరులకు ఇల్లా తెలియజేశారు.

ఈపని చేయటానికి జెకోస్లావేకియా ఇంజినీర్లు ఎవరూ దొరకలేదు. అంతా ప్రస్తుతంవున్న ఎరువుల కర్మాగారాలలో పని చేస్తున్నారు. ఇప్పుడు పిలిపించే విదేశీ ఇంజినీర్లు రాష్ట్రప్రభుత్వం నియమించే సాంకేతిక ఉద్యోగులతో కలిసి పనిచేస్తారు.

ఎరువుల ఫాక్టరీ ఎక్కడ ఏర్పాటు చేయాలో పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం నిపుణుల నివేదిక తియ్యగా వుందికాని అది ఇంకా రాష్ట్రప్రభుత్వానికి అందలేదు. అయితే ఒక్క నిర్ణయం మాత్రం తుదిఅయింది. విజయవాడలో ఈ ఎరువుల ఫాక్టరీ పెట్టరు. రామగుండంలోనో కొత్తగూడెంలోనే కడతారు.

నిపుణుల నివేదిక ఈ సంవత్సరం ఆఖరుకు అంతానికి రాష్ట్రప్రభుత్వానికి అందవచ్చు. కర్మాగారం కట్టడానికి అవసరమైన సామగ్రి దిగుమతి అవడానికి అట్లా లేదన్నా రెండు సంవత్సరాలు పట్టుతుంది. ఈ పథకం రెండవ ప్రణాళికలోనే అమలు జరుగుతున్నట్లు వున్నా, వుత్పత్తి ప్రారంభమయ్యేసరికి మూడో ప్రణాళిక మొదటి సంవత్సరం పడుతూవుంటుంది.

ఈ కర్మాగారం స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. యం. నాయక్ ఈ పథకాన్ని గూర్చి తయారుచేసిన వివరాలను వేసు ప్రభుత్వం ఉన్నతస్థాయిలో చర్చించింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ నాయక్ లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించబోయే ఈ ఎరువుల కర్మాగారానికిన్ని దేశంలోని ఇతరఎరువులకర్మాగారాలకున్నూ ఏమీ సంబంధంలేదు. ఇది వాటికంటే భిన్నంగావుంటుంది. సింద్రీ ఫాక్టరీ కంటే పెద్దదిగా వుంటుంది. ఆంధ్రలో స్థాపించే కర్మాగారం యూరా, అమోనియం ఫాస్ఫేటులను సాధిస్తూ బొగ్గులోంచి వుత్పత్తిచేస్తుంది. సింద్రీలో జిప్సమును ఉపయోగించి అమోనియం సల్ఫేటును వుత్పత్తి చేస్తున్నారు.

ఈ కర్మాగారాన్ని కొత్తగూడెంలో పెట్టటంవలన చాలాలాభాలువున్నాయి కొత్తగూడెం గోదావరి ఒడ్డునవుంది. బొగ్గుగనులు సమీపంలో వున్నాయి. ఇక్కడ ఎరువులు వుత్పత్తికి అవసరమయ్యే ధాతుసామగ్రిని విదేశాలను తెప్పించుకోవలసి వుంటుంది. వానిని గోదావరిమీదుగా కొత్తగూడెం చేర్చుకోవచ్చు. గోదావరిలో పడవలు కొత్తగూడెంవరకే నడుస్తాయి. ఆపైన నడవవు అంగువలన రామగుండం యీ కర్మాగారం నిర్మాణానికి రాకుండా వుంది."

బొంబాయి, జూన్ 10: గుడ్డివాళ్ళకు వ్యవసాయం, పశుపోషణ, పిట్టలపెంపకం, చేతివృత్తులూ నేర్పే కేంద్రం ఒకటి ఈ రాష్ట్రంలో నెలకొల్పబడుతోంది.

ఆసియాలో ఇటువంటిసంస్థ నెలకొల్పబడటం ఇదే మొదలు. టాటా ట్రస్టువారు ఈ కేంద్రానికి కావలసిన 185 ఎకరాల స్థలాన్ని కొనేందుకు 2 లక్షల రూపాయలు ఇస్తున్నది.

రాష్ట్రాలలో ఆరోగ్య విద్యా ప్రచారం

ఈ ప్రణాళికలో 10 కేంద్రాల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 11: వివిధరాష్ట్రాలలో ఆరోగ్య విద్యాప్రచారంకోసం ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 10 కేంద్రాలను నెలకొల్పే పథకాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించింది.

ఈ కేంద్రాల ఏర్పాటుకు అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భరిస్తాయి. 1959-60లో విగు కేంద్రాలను, 1960-61 లో మిగతా విగు కేంద్రాలను నెలకొల్పుతారు. వీటి ఏర్పాటుకు ప్రారంభ ఖర్చులక్రింద రు. 99,540, నెలువారీ ఖర్చులక్రింద రు. 10,000 వ్యయపడుతాయి. సమితి సాంస్కృతిక, విద్యాప్రవృత్తి సంస్థవారు ఈ పథకం అమలుకు రు 87,000 విలువచేసే పరికరాలను అందజేస్తారని అంచనా.

బ్రిటన్, అమెరికాల సేనలకు పోరాటం

లండన్ జూన్ 11: బ్రిటిష్ సైన్యాలకు, ఎమెర్ కొండజాతుల వారికి పోరాటం సాగుతున్నట్లు మెన్ నుంచి వచ్చిన వార్తలను ఏడెన్ అధికారులు ఇంకా నృవపరచలేదని బ్రిటిష్ ప్రభుత్వ వలసశాఖ ప్రతినిధి నేటి ఉదయం చెప్పారు.

నేపాల్ ప్రయాణ సందర్భంలో ఢిల్లీ విమానాశ్రయంవద్ద ప్రధాని నెహ్రూకు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి శ్రీ కబీర్ ప్రభృతులు వీడ్కోలు ఇస్తున్న దృశ్యం.

జినీవా సమావేశం భగ్నం కాకుండా కాపాడేయత్నం

గ్రోమికోతో హెర్టర్ చర్చలు: అమీతుమీ కొద్ది రోజుల్లో తేలే సూచన

జినీవా, జూన్ 11: పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశం భగ్నం కాకుండా నిరోధించే ప్రయత్నంలో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నేడు సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోతో 105 నిమిషాల నేపు చర్చలు జరిపారు.

శ్రీ హెర్టర్ గతరాత్రి కోరగా ఈ వేళ ఆయనతో చర్చలు జరపడానికి శ్రీ గ్రోమికో అంగీకరించారు. వారి సమావేశం శ్రీ గ్రోమికో విడిదిలో జరిగినది.

ఈ సమావేశం సమాప్తమైన వెంటనే శ్రీ హెర్టర్ తోడి పశ్చిమదేశాల ప్రతినిధులతో సమాలోచనలు సాగించారు. ఈ మంతనాలలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ కవ్‌డీ మర్విల్లి, పశ్చిమ జర్మనీ సలహాదారు ప్రొఫెసర్ విల్ హెల్మ్‌గ్రూప్ పాల్గొన్నారు.

శ్రీ హెర్టర్, శ్రీ గ్రోమికో "జినీవా సమావేశం కృషి గురించి చర్చించారా" రని మాత్రమే సోవియెట్ ప్రతినిధి వర్గం ప్రకటించారు.

వాయిదా వేయరాదని నిర్ణయం

ఈ చర్చలు గురించిన వివరాలు ఏమీ తెలియలేగు. కాని, విదేశాంగమంత్రుల సమావేశానికి ఈ వారాంతంలో వాయిదా వేయాలంటూ ప్రతిపాదించరాదని పశ్చిమదేశాల మంత్రులు అంతకు ముందుగా నిర్ణయించినట్లు పశ్చిమరాజ్యాల వారు చెప్పారు.

విదేశాంగ మంత్రుల సమావేశంలో సంభవించిన ఇటీవలి పరిణామాలను పశ్చిమదేశాల విదేశాంగమంత్రులు తీవ్రమైనవిగా పరిగణిస్తున్నట్లు శ్రీ గ్రోమికోకు శ్రీ హెర్టర్ ఎరుక పరచినవారని ఈరాత్రి ప్రకటించారు.

సమావేశాన్ని వాయిదావేసే అవకాశం గురించి కాని, ప్రతినిధుల స్థాయిలో సాగించే అవకాశం గురించి కాని ఆ ఉభయులు చర్చించారా అని ప్రశ్నించగా బ్రిటిష్ ప్రతినిధి ఒకరు ఇలా చెప్పారు: "వాయిదా వేయడం గురించి కాని, ప్రతినిధుల స్థాయి సమావేశం గురించి కాని చర్చలు జరుగలేగు. విదేశాంగమంత్రుల సమావేశం సఫలమయ్యేదా లేనిది మరి కొలదిరోజులలో తేలిపోతుంది."

మంత్రులు ఒండొరులతో రహస్య చర్చలు జరపడానికి ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేసుకొన్నారా అని విలేఖరులు ప్రశ్నించగా లేదని బ్రిటిష్ ప్రతినిధి చెప్పారు.

ఏమైనా జరిగింపులకు భయపడి

(2-వ పేజీ చూడుము)

కాంగ్రెస్ పార్టీ సంచి శ్రీ ఎస్. జి. రంగా నిష్క్రమణ

సహకార సేద్యపు విధానాన్ని ఒప్పుకోలేనని నెహ్రూకు లేఖ

న్యూఢిల్లీ, జూన్ 17 కాంగ్రెస్‌నుంచి రాజీనామా చేస్తున్నట్లు శ్రీ యన్. జి. రంగా నేడు ప్రకటించారు. ఇటీవల కొత్తగా ప్రారంభించబడిన స్వతంత్రపార్టీ నాయకత్వాన్ని ఆమోదించినమీదట వీరీనిర్ణయం తీసుకున్నారు.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి పార్లమెంటరీపార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలుపుతూ శ్రీ రంగా అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శికి, పార్లమెంటరీపార్టీ నాయకుడు శ్రీ నెహ్రూకు వేరువేరుగా రెండులేఖలను పంపించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తమ అనుయాయులుగా ఉన్న ఏడుగురు సభ్యులు, కాంగ్రెస్‌నుంచి వెంటనే రాజీనామా చేస్తారని అశిస్తున్నట్లు శ్రీ రంగా వెల్లడించారు.

"నాగపూరతీర్మానాన్ని ముఖ్యంగా సహకార సేద్యానికి సంబంధించినంతవరకు, యీతీర్మానాన్ని గట్టిగా అమలు జరుపటానికి మీరు చూపుతున్న పట్టుదలతో అంగీకరించటం నాకు సాధ్యం అయ్యేటట్లు కనిపించలేదు.' అని శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో శ్రీ రంగా తెలిపారు.

కాంగ్రెస్ కార్యదర్శికి ముక్తసరిగా యిలా వ్రాశారు. సహకార సేద్యము, నాగపూర్ తీర్మానంపై ఢిల్లీ కాంగ్రెస్ సమావేశం యింకా ఆ వేళంలోచేసిన తీర్మానాల దృష్ట్యా కాంగ్రెస్ నిధానాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. కాబట్టి నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. "నేను 1955 లో మళ్లీ కాంగ్రెస్‌లోచేరాను. అయితే అట్లాగే చేరటంలో నా ఆశయాలు ప్రజాస్వామ్య రక్షణ, రైతుల ప్రయోజనాల అభివృద్ధి సఫలం కాకపోగా పైపెచ్చు తీవ్రంగా దెబ్బ తింటున్నట్లు నాకు నమ్మకం కలిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినంకా యిట్లాగే సభ్యుడుగా ఉంటూ ఉన్నందువల్ల యీ విధ్వంసకాండ యింకా పరిణామం కొనటానికి దోహదం కలిగించినట్లు అవుతుంది. కాబట్టి

(2-వ పేజీ చూడుము)

హైదరాబాదులో ఆయుధాలు స్వాధీనం: ఒకని అరెస్టు

హైదరాబాదు, జూన్ 11: పూర్వపు హైదరాబాదు సైన్యమునకు చెందిన ఒకని ఇంట్లో దాచివుంచిన ఆయుధాలు కొన్ని దొరికినట్లు హైదరాబాదు నగర పోలీసులు చెపుతున్నారు.

ఇల్లా దొరికిన ఆయుధాలలో మూడు తుపాకులు, మూడుకత్తులు, ఒకపిస్తోలు, మందుసామగ్రి వున్నాయి.

ఈ సందర్భంలో నగర పోలీసులు ఆయుధాలచట్టం కింద 19 క్రింద అహమ్మద్ ఓసీ ఒమార్ అనే అరబ్బీని కస్టడీలోకి తీసుకున్నారు. కొన్ని ఆధారాలనుబట్టి అసిస్టెంటు కమిషనర్ శ్రీ హనుమంతు నాయుడు అహమ్మద్ ఇంటిపై దాడిచేసి పైతెలిపిన ఆయుధాలను జప్తుచేసుకున్నారు. ఏడు జాగ్రత్తతో ఈ అరబ్బీని కూడ బెట్టినదీ దర్యాప్తు చేస్తున్నారు.

బొంబాయి హైకోర్టులో అదనపు న్యాయమూర్తి

శ్రీ వాడ్రేవు భద్రరాజు నియామకం

న్యూఢిల్లీ, జూన్ 10: జిల్లా సెషన్సు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ వాడ్రేవు భద్రరాజు, ఎం. ఏ. ను బొంబాయి హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా ఒక సంవత్సరంకాలం భర్తీపతి నియమించినట్లు యీవారి శాసనాంగ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఆయన యీ పదవిని స్వీకరించిన తేదీనుంచి యీ నియామకం అమలులోకివస్తుంది.

కేరళ రాష్ట్రంలో హర్తాళ్

ముఖ్యప్రదేశాలన్నింటిలో వర్తకవ్యాపారాల స్తంభన: రాజధానిలో 17 గురి అరెస్టు

తిరువనంతపురం, జూన్ 12: ప్రభుత్వప్రతికూల పక్షాలు ఏర్పాటుచేసిన హర్తాళ్ ఈరోజున కేరళలోని అన్ని ముఖ్య ప్రదేశాలలోనూ జరిగింది. వర్తక వ్యాపారాలు దాదాపు స్తంభించిపోయాయి.

సర్కారు కచేరీలు, బాంకులూ, కొన్ని ఫాక్టరీలూ, బస్సు సర్వీసులూ మామూలుగా పనిచేస్తున్నాయి.

తిరువనంతపురంలో ముఖ్య వీధులలోని అంగళ్ళూ, వ్యాపార కేంద్రాలూ మూసివేయబడినాయి. నగర శివార్లలోని పేటలో మాత్రం కొన్ని అంగళ్లు తెరిచారు.

పల్ల జెండాలు పుచ్చుకొని, పల్ల బాడ్జీలు ధరించినవారు గుంపులు గుంపులుగా వెళ్ళి తెరిచివున్న గుకాణాలను మూయిస్తున్నారు. గుకాణాదారులను బెదిరించినందుకు 17 మంది అరెస్టు చేయబడినారు.

ఖాదీ గ్రామోద్యోగ భవన్‌ను ప్రొద్దున మామూలుగా తెరిచారుకాని, జనంవచ్చి మూసివేయమని గొడవ చేయగా, మూసివేశారు.

మంగళ పాపుపద దెబ్బలాట

ఒక మంగలిపాపు యజమాని తన పాపును మూసివేయనని అనటంవల్ల అక్కడ చిన్న కొట్లాట జరిగింది. ముగ్గురికి దెబ్బలు తగలగా ఆస్పత్రికి తీసుకుపోయారు.

నగరంలో బస్సు సర్వీసూ, బాంకులూ, పర్చాదుకచేరీలూ, ఫాక్టరీలూ మామూలుగా పని చేస్తున్నాయి. పర్చాదు పక్కుపులూ పని చేసినవారు మాత్రం కొద్దిమందే పనికి హాజరైనారు.

నగరంలో చాలాచోట్ల వల్ల జెండాలు ఎగురవేయబడినాయి. పలు ప్రదేశాలలో జనం మౌనంగా వూరేగింపులు జరిపారు.

పోలీసు బందోబస్తు బాగా జరిగింది. సాయుధ పోలీసులుగల పోలీసు వానులు నిన్న రాత్రినుంచీ వీధులలో గస్తీ తిరుగుతున్నాయి.

ప్రత్యేక ప్రార్థనలు

కాలికట్‌లో రోమన్ కాథలిక్ చర్చి లన్నిటిలోనూ నేటి వుదయం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఇష్టమైనవారు ఈరోజు నిరాహారంగావుండవలసిందని బిషప్పు క్రయిస్తవులను కోరారు.

దుకాణాలూ, వ్యాపార సంస్థలూ మూసివేయబడినాయి. కలపవ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది. పెంకులఫాక్టరీలలో అధికభాగంమామూలుగా పనిచేస్తున్నాయి. వేసవి సెలవుల అనంతరం నిన్నటే తెరిచిన పాఠశాలలన్నీ ఇవ్వాళ్ల మామూలుగా పనిచేస్తున్నాయి. బస్సులు మామూలుగా నడుస్తున్నాయి.

కొచ్చిన్, ఎర్నాకులం, మట్టన్‌చేరీలలో వర్తక వ్యాపార సంస్థలన్నీ మూసివేయబడినాయికాని, హోటళ్ళూ, చిట్టలదుకాణాలూ మొదలైనవి తెరచివున్నాయి. వ్యాపార సంస్థలమీదా, ఇళ్ళమీదా నల్ల జెండాలు ఎగురుతున్నాయి.

ఎర్నాకులంలోని ముఖ్యమైన మూడు పెట్రోల్ కంపెనీలలోనూ, టాటా ఆయిల్ మిల్స్‌లోనూ పనిచేసే వారిలో కొందరు పనులకు వెళ్ళలేగు.

కొచ్చిన్ హార్బరులో పరుకు ఎక్కించటం, దింపటం తప్పిస్తే మిగతా పనులన్నీ మామూలుగా జరుగుతున్నాయి.

కొట్టయం, పాలెలలో కూడా వర్తక వ్యాపారాలు చాలా వరకూ నిలిచిపోయాయి.

తిరుచూరులో

తిరుమాగుళోని గెండుముఖ్య వ్యాపార కేంద్రాలలో దుకాణాలు మూసివేయబడినాయి. మిగతా చోట్ల తెరచివున్నాయి. మంత్రివర్గం రాజీనామా లివ్వాలని వ్రాయబడిన అట్టలూ, పోస్టరూ మూసివేసిన అంగళ్ళముంగు వున్నాయి. కొన్ని బాంకులు కూడా మూసివేయబడినాయి. హోటళ్ళు వగైరా అన్నీ తెరిచేవున్నాయి. పెద్దబట్టలమిల్లులు మూడూ మామూలుగా పని చేస్తున్నాయి. ఎక్కడా పికెటింగు జరగలేగు.

పాల్ఘాట్‌లో బహుకొద్ది దుకాణాలు మూసివేశారు. ఆవగర శివార్లలోని కల్వాతిలో అసలు మూసివేయలేగు. వర్తక వ్యాపారాలు వగైరా మామూలుగానే జరుగుతున్నాయి.

కాంగ్రెస్ నాయకుల కర్తవ్యం

సంబూద్రిపాద్ హెచ్చరిక

త్రివేండ్రం, జూన్ 12: "కేరళలో మతశక్తులతో తెగతెంపులు చేసికొని, ప్రధాన మంత్రి చెప్పినట్లు రాజ్యాంగ విరుద్ధమైన మార్గాలను అనుసరించకుండా వుండటమా? లేకపోతే కేరళ కాంగ్రెస్ వారులు చెబుతున్నట్లు కేరళిస్కు చర్చి, వాయర్ సర్వీసు సొసైటీలతో చేతులు కలిపి, రాజ్యాంగ విరుద్ధమైన మార్గాలను అనుసరించటమా?—ఈ రెంటిలో ఏదో ఒక మార్గాన్ని కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు, ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులతో సహా నిర్ణయించుకోవలసి వుంటుంది." అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ నేడు ఒక ప్రకటన చేశారు.

"కర్నూలు" ట్యుటోరియల్ కాలేజి,
16, ఆర్పన్ బ్యాంకు వీధి,
కర్నూలు.

1959 జూన్ రెండవవారములో మరల ప్రారంభింపబడును. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయపు S. S. L. C; ప్రీ యూనివర్సిటీ, బి. ఏ., కోర్సులలో అన్ని సబ్జక్టులలోను, ఆంధ్ర మెట్రిక్‌నకును, అనుభవముగల ఉపాధ్యాయులు బోధింతురు. 25. N. P. పంపి వివరములు పొందవచ్చును.

కర్నూలు. ప్రిన్సిపాల్.



విశ్వరూపావారి
కూతురుకాపురం
నిర్మాత...శేషగిరిరావు * దర్శకత్వం...శోభన్‌రావు
డిస్ట్రిబ్యూటర్సు..ఆంధ్ర,మైసూరు..ప్రభాత్.సిడెడ్..భాస్కర్‌పిక్చర్సు.మైసూర్..చమ్రియా

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ శు॥ సప్తమి 1959 సం॥ జూన్ 13 శనివారం
శ॥ సప్తమి 23-22 మఘ 6-28
వర్జ్యం 14-29 ల 16-5 కు.
శుద్ధ అష్టమి జూన్ 14 ఆదివారం
ఆ॥ అష్టమి 22-14 పూర్వ 6-29
వర్జ్యం 13-31 ల 15-4 కు.

ఆంధ్రపత్రిక

ఉపలేయని మొనరించిన
పరవర యుపాయము తన మనంబున కగు దా
వొలుకు నని పేయునునికి
వరాయణము వరమదర-పరముల కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ జ్యేష్ఠ శు॥ సప్తమి
శనివారం

ముఖ్యమంత్రి సూచన

బియ్యం మిల్లుల యజమానులు గత శనివారంనాడు విజయవాడలో కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్‌ను కలుసుకుని ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర ప్రాంతాలకు ధాన్యం ఎగుమతి నిషేధించవలసిందనీ, బియ్యం నేకరణ కార్యక్రమాన్ని వచ్చే డిసెంబరు వరకూ వాయిదా వేయవలసిందని విజ్ఞప్తి చేశారు. తరుణంగాని తరుణంలో ధాన్య నేకరణ జరగాలంటే చాలా కష్టసాధ్యమైన విషయం. రైతులకు పంట చేతికివచ్చే సమయంలో జరిపితేనే ధాన్య నేకరణకార్యక్రమం జయప్రదమయే అవకాశం వుంటుంది. అందుచేత, డిసెంబరువరకూ ధాన్య నేకరణను వాయిదా వేయవలసిందని మిల్లుయజమానులు విజ్ఞప్తిచేయడంలో బేసబబేమీలేదు. కేంద్ర మంత్రి దీనికి ముక్కుకు సూటి అయిన సమాధానం ఇవ్వలేదు. అయితే ప్రతి సంవత్సరం మిల్లుయజమానులు లక్షా యాభైవేల టన్నుల సన్న బియ్యం ప్రభుత్వానికి ఇవ్వడానికి అంగీకరిస్తే ప్రజలు అనుదినం వాడుకునే ఇతర రకాల బియ్యం ప్రభుత్వం నేకరించదని మాత్రం శ్రీ జెయిన్ వారికి స్పష్టపరిచారు. రాష్ట్రంలో దొరికే సన్న బియ్యంలో దాదాపు సగభాగం ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావడమో, అక్రమంగా రవాణా అయిపోవడమో సంభవించింది; అందువల్ల ఇప్పటికిప్పుడు లక్షన్నర టన్నుల సన్న బియ్యం నేకరించి ఇవ్వడం అసంభవమని మిల్లు యజమానులు చెప్పుకున్నారు. అందుకు మంత్రి శ్రీ జెయిన్ కనీసం 75 వేల టన్నులైనా ఇవ్వక తప్పదని నిర్ధారణ చేశారు. మిల్లు యజమానులు ఎంతవరకు ఈ అవసరం తీర్చగలరో చెప్పలేము.

ఏది ఏమైనప్పటికీ దీన్నిబట్టి ప్రభుత్వం సాగిస్తున్న ధాన్య నేకరణ సవ్యంగా కొనసాగడం లేదని మాత్రం స్పష్టపడుతున్నది. నేకరణవిధానం లోపభూయిష్టంగా వుండడమే ఇందుకు కారణమని చెప్పనలసి వుంటుంది. ఫిబ్రవరి 11-న లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ జెయిన్ ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరానికి కనీసం నాల్గులక్ష టన్నుల బియ్యమైనా నేకరించక తప్పదని స్పష్టపరిచారు. ఇప్పటి వరకూ ఈ నాల్గులక్షలలో ఎన్ని టన్నులు ప్రభుత్వం నేకరించగలిగిందో వివరాలు బయటపడలేదు. రాష్ట్రంలో ఈ సారి సరికి 37 లక్షల టన్నులకు మించే వరిసాగు వుండవచ్చు అంచనా వేశారు.

కేంద్రమంత్రి ప్రకటనలను బట్టి ధాన్య నేకరణ ఆశించినంతగా జరగలేదనే స్పష్టపడుతున్నది; మిగులు రాష్ట్రంలోనే ధాన్యం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. వీటిని అదుపులో పెట్టడం ఎవరికీ సాధ్యంకావడం లేదు. అక్రమ రవాణాలు విస్తారంగా జరిగినందువల్లనే సరుకు తగ్గిపోయి ధరలు పెరుగుతున్నవని ఊహించవలసి వస్తుంది.

ధాన్య నేకరణ అన్నది ఇప్పుడు బహుముఖంగా జరుగుతున్నది; ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరొకవైపు ఇతర రాష్ట్రాల వాణిజ్య సంస్థలు, వ్యాపారస్థులు యథేచ్ఛగా నేకరిస్తున్నారు. చట్టబద్ధమైన అభ్యంతరాలేవీ లేవు కాబట్టి అవసరమని తోచినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా నేకరిస్తుంటుంది. ధాన్య నేకరణ కార్యక్రమం ఆశించినంతగా ఫలితాలివ్వక పోవడానికి ఇంతమందికి కొనుగోలు అధికారం వుండడమే కేమో అనిపిస్తుంది. అందుచేతే 'ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి మొన్న విలేఖరుల గోష్ఠిలో ఒక సలహా ఇచ్చారు. ధాన్య నేకరణ ఒక ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా జరగాలన్నదే ఈ సలహా; ఏ రాష్ట్రాని కారాష్ట్రం ప్రత్యేక ఆహారమండలమైనప్పుడు నేకరణ తృప్తిగా జరిగే వీలుంటుందని కూడా చెప్పారు. రాష్ట్రంలో వున్న మిగులు ధాన్యం నేకరించాలంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం సాలీనా 15 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టవలసి వుంటుంది. కార్పొరేషన్ ఏర్పడితే ఈవిధమైన ఆర్థికసమస్య వుండదు. రాష్ట్రాల ఆహారమంత్రులు ఈసారి సమావేశమైనప్పుడు ఈ సూచనను సమగ్రంగా పరిశీలించవలసి వుంటుంది.

'ఆయుర్వేదవిశారద' పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 12: దేశీయ వైద్యమండలి 1959 ఏప్రిల్‌లో జరిపిన ఆయుర్వేద విశారద పరీక్షలలో ఈ క్రింది నంబర్లవారు వుత్తీర్ణులయ్యారు.

ఫస్టు ప్రొఫెషనల్ పరీక్ష: 201, 42 నంబర్ల విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ శ్రేణిలో వుత్తీర్ణులయ్యారు.

1 6 7 10 12 14 28 31 33 35 36
40 41 44 47 49 52 57 టు 62 64
65 66 68 69 71 72 73 76 78 79
83 84 87 89 91 టు 95 97 98
103 06 07 09 10 14 18 22 25 27
32 టు 41 43 45 టు 49 52 53 54
56 57 58 66 67 68 70 73 78 80
82 టు 85 87 89 90 91 94 97 98
202 03 16 18 20 23.

రెండవ ప్రొఫెషనల్ పరీక్ష:
273, 299 నంబర్ల విద్యార్థులకు ప్రతిభనుబట్టి వరసగా ప్రథమ, ద్వితీయ స్థానం లభించినవి.
226 టు 29 36 45 55 56 58 59
62 64 71 74 75 77 79 81 82 85
86 88 92 93 94.

మూడవ ప్రొఫెషనల్
(ఆఖరు సం॥ము) పరీక్ష: 315 కు ప్రథమస్థానం 311 కు ద్వితీయస్థానం లభించింది.
302 05 12 13 17 21 23 టు 34.

ప్రపంచ రాజ్యాల మధ్య అన్యోన్యత అవసరం

మరోయుద్ధం వస్తే సర్వనాశనం తప్పదని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

ఖట్మాండూ, జూన్ 12: "మన ప్రపంచము, ఒక పెద్ద అఘాతం ఒడ్డున ఊగిసలాడుతున్నది!

"అది ఎప్పుడూ ఆ ఒడ్డుమీదనే ఉన్నది. ఇటీవల అది ఒడ్డుమీదికి వచ్చేసింది. అయితే ప్రజలుమాత్రం, శాంతి కావాలంటున్నారు. పోరాటాలు వారికి యిష్టంలేదు. ప్రపంచ దేశాలు ఒకరినొకరు నమ్మి పరస్పర అనురాగంతో సహకరించుకుంటూ ప్రవర్తించాలి" అని నేపాల్ రాజదంపతులు తమ గౌరవార్థం క్రిందటిరాత్రి యిక్కడ ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

నేపాల్ ప్రభుత్వ ప్రధానకార్యస్థానమైన సింగ్‌దర్బార్ రాజమందిరంలో యీ విందు ఏర్పాటైంది. ఈ హాలు బంగారుమయమై ఉయ్యాలబడిన పెద్ద పెద్ద అద్దాలతో తళతళలాడింది.

ఎంతో ఘనంగా అలంకరించబడిన యీ విందుహాలును ఫ్లడ్‌లైట్లు కాంతిపాలు మిరుమిట్లు గొలిపాయి. ఈ చాందినీ దివాలక్రింద పెద్ద జలయంత్రం ఒకటి నీటిని విరజిమ్ముతూ ఉంది, ఈ విందుకు వచ్చిన అతిథులకు ఎడు రకాల వంటకాలను వడ్డువచేశారు.

శ్రీ నెహ్రూ ఆంగ్లభాగంలో ఆసీను లైనారు. వీరికి ఎడమవైపున రాణీరాజ్యరత్న కుడివైపున మహేంద్ర కూర్చున్నారు. నేపాల్ ప్రధానమంత్రి శ్రీ కోయిరాలా, ఎడమ చివర ఆసీను లైనారు

విందు ప్రారంభంలో, శ్రీ మహేంద్ర, భారతరాష్ట్రపతికి, భారత ప్రజలకుశుభాకాంక్షలు తెలుపుతూ, భారత నేపాల్ దేశాలమధ్య పరిఢవిల్లుతున్న యీ స్నేహసంబంధం, యుగయుగాల నాటిదన్నారు. శ్రీ నెహ్రూ తొలి ఫ్యూటన యీ సంబంధాన్ని పటిష్టం చేసిందనీ, మళ్ళీయిప్పుడు ఈ రాకల్లు యీ సంబంధాలు యింకా దృఢతరం కావటానికి అవకాశం లభించిందనీ అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో యింకా యీ విధంగా తెలియజేశారు: 'ఏ దేశమైనప్పటికీ, తన అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుకోవచ్చు. కొత్త దేశాలతో స్నేహం చేయవచ్చు. కాని పాత స్నేహితులను మాత్రం మరచిపోకూడదు.

'నేను ఏ దేశం వెళ్ళినప్పటికీ, అక్కడి ప్రజల కళ్లలో కళ్ళుపెట్టి చూడటం నాకు అలవాటు. వాటిలో ప్రతిఫలించే ప్రేమాభిమానాలను కనుగొనటానికి నేనీ విధంగా చేస్తుంటాను. ఇక్కడ నేపాల్ ప్రజల కళ్లల్లో ఎంతో గొప్ప ప్రేమాభిమానాలు నాకు పొడగట్టాయి.

ప్రపంచం అంతటా గూడా ప్రజలు శాంతినే వాంఛిస్తున్నారు. మా ప్రపంచ యుద్ధాను పిమ్మట నాలుగవది సంభవిస్తే ఆనాలుగవ ప్రపంచయుద్ధం నిల్లుల అమ్ములతో పోట్లాడవలసి ఉంటుంది. మూడవ ప్రపంచ యుద్ధం మానవుడు సాధించిన దంతా గూడా మట్టి కొట్టుకొని పోతుంది కాబట్టి అలాంటి పరిస్థితి తటస్థిస్తుంది. అందులో అతని నాగరికత, సంస్కృతి యింకా మానవుడు సృష్టించిన సమస్తము గూడా సర్వనాశనమై పోతుంది.

ప్రపంచం యీనాడు ఒక పెద్ద అఘాతం ఒడ్డున ఉంది. నిజానికి అది ఎప్పుడు అక్కడనే ఉన్నది. ఇటీవలనే అది ఒడ్డుమీదికి వచ్చివేసింది. అయితే ప్రజలు మాత్రం శాంతినే కోరుతున్నారు. అది ఒక్కటే ఆశగా ఉంది ప్రపంచ ప్రజలందరూ ఇరుగు పొరుగు వాళ్లంటివారు ఇరుగు పొరుగులు పరస్పరం సహకరించుకోవాలి అని ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

తరువాత అందమంది పై చిలుకు ఉన్నయీ అతిథులంతా సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు.

ఖట్మాండూ, జూన్ 12: ఇక్కడి మహేశ్వరి పశుపతినాథస్వామి దేవాలయాలను ప్రధాని శ్రీ నెహ్రూ సేవించారు.

రాత్రి అంతా వర్షం కురుస్తున్నందువల్ల, యివాళ ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంది. నగరంయిట్లా అంధకారబంధురంగా ఉన్నాకూడా, శ్రీ నెహ్రూను చూడటానికి వేలాది జనం, దివాలయాలవద్ద మూగారు.

తరువాత, ఆసియా, ప్రపంచవ్యవహారాలపై కృషిచేస్తున్న నేపాల్ మండలిలో ప్రధాని ప్రసంగించారు.

నీటిసరఫరా సద్వినియోగం

జులై 13 నుంచి హైదరాబాదు సరస్సులో చర్చ

హైదరాబాదు, జూన్ 11: జలమార్గాల నిర్మాణం నీటి నిల్వకార్యాల పూర్తి చివినియోగం గూర్చి హైదరాబాదులో జులై 13 నుండి 16 వరకు జరిగే వార్షిక ఇరిగేషన్ సదస్సులో చర్చ జరుగుతుంది.

ఈ సదస్సును ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభిస్తారు. కేంద్ర జల విద్యుత్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ అధ్యక్షతన జరిగిస్తారు.

ఈ సదస్సులో ఇంకా జలవిద్యుత్ కేంద్ర జలశయముల ప్రమాణం గూర్చి ఇరిగేషను నావిగేషన్ వరద నియంత్రిక పథకాలు గూర్చి కూడ చర్చ జరుగుతుంది.

నాటుపాగాకు రైతుల ఇబ్బందులు

15 న సచివాలయంలో సమావేశం ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 10: నాటుపాగాకు పండించే రైతులు పరుకు విడుదలగాకుండా పడుతున్న బాధలను గూర్చి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కొసుబ్రహ్మణంరెడ్డి సచివాలయంలో జూన్ 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పరిష్కారమార్గములు ఆలోచించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గుంటూరుజిల్లాలో రైతులు పొగాకుపండించి అకుటుంబాలు గడుపుకుంటున్నారు. అయితే ఈ పొగాకును కొంచెం ఇంచుమించుగ అంతా కొనేఅధికారం ఐ.యల్.టి.డి.కంపెనీవారికి వున్నది. వారు జిల్లాలో పండే పొగాకులో 1/20 వంతు అయినా కొనటంలేదట.

అందువల్ల పరుకు విడుదలగా రైతులు చాలా ఇక్కట్టులపాలు అవుతున్నారు. వారి పరుకు విడుదల చేసి మార్గాలను గూర్చి మొన్న కేంద్రమంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డితో శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డి కేంద్ర మంత్రి గోపాలరెడ్డితో జరిపిన సమాలోచనల ఫలితముగా 15 వ తేదీ రైతులు, ఐ. యల్. టి. డి. ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధుల సమావేశము సచివాలయంలో ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, గుంటూరు పొగాకు విక్రయ సంఘం ప్రతినిధులు, రైతుల ఇతర ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశ ఫలితముగా నాటుపొగాకు పండించే రైతుల ఇబ్బందులు తీరడానికి ఒక పరిష్కార మార్గము లభించగలదని ఆశిస్తున్నామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

దేశోద్ధారకుని జీవిత చరిత్రకు బహుమతి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 10: దేశోద్ధారక కోటినాథుని నాగేశ్వరరావు పంతులు గారి జీవితచరిత్రకు, 18, 19 శతాబ్దములలో తెలుగువచనం అభివృద్ధి గూర్చిన రచనకు ఈ సంవత్సరం పారితోషికం బహుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిశ్చయించింది.

అకాడమీ తరఫున శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు సంగ్రహిస్తున్న 'నా మైలు రాళ్లు' 'నుడికారాలు' అను ఈ వెలలో ప్రచురిస్తారని అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు చెప్పారు. 'మాండలిక కావ్య' ప్రచురణ అక్టోబరులో జరుగవచ్చును.

స్థానికభాషల నేకరణను వ్యవసాయం నేతకు పరిమితంచేసి ఆ పనిని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టరు కృష్ణమూర్తికి అప్పగిస్తున్నట్లు శ్రీ రామానుజరావు నెల్లడించారు.

నిరుడు బహుమతిపొందిన శ్రీ పేదం వెంకట్రాయశాస్త్రి రచించిన 'నన్నెచోడుని కవిత్వము'ను అకాడమీవారు ప్రచురించారు.

జెనీవా చర్చలు కాపాడేయత్నం

(1వ పేజీ తరువాయి)

రాయబారాలు సాగించడానికి మాత్రం పశ్చిమ దేశాలు అంగీకరించవని శ్రీ హెర్టర్గ్ స్పష్టపరచినట్లు పశ్చిమ రాజ్యాలవారు చెప్పారు.

బెర్లిన్ సమస్య

పశ్చిమ రాజాలపై శ్రీ క్రుష్చేవ్ విమర్శ

మాస్కో, జూన్ 11: బెర్లిన్ సమస్య పరిష్కారానికి రష్యా ఇటీవల చేసిన ప్రతిపాదనలు అంగీకారయోగ్యమైనవని కొనని పశ్చిమరాజ్యాలు నిర్చియించినందుకు చింతిస్తున్నట్లు సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుష్చేవ్ నేడు లక్సెంబర్గ్ రాజధాని రీగాలో చెప్పారు.

తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులతోను, కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులతోను కలిసి శ్రీ క్రుష్చేవ్ రీగా బయల్దేరారు. అక్కడ బహిరంగ సభలో శ్రీ క్రుష్చేవ్ ఇలా చెప్పారు: "మా తోడి దేశాలకు అంగీకారయోగ్యం కాకపోవటమే ఆలస్యభావంతో ఆ ప్రతిపాదనలు చేశాము. కాని అవి తమకు అంగీకారయోగ్యం కావని, పశ్చిమబెర్లిన్ ఆక్రమణ కొనసాగించాలనిపశ్చిమ రాజ్యాలు చెప్పడం విచారకరంగా ఉన్నది.

"శ్రీ డల్లెస్ బలంపైఆధారపడి వ్యవహరించే విధానం దూరాలోచనగా లేదు. అమెరికా, తదితర పశ్చిమ రాజ్యాలు ఇక ముందుకూడా ఆ విధానాన్నే అనుసరించ గోరుతున్నట్లు కనిపిస్తున్నది: అయితే శ్రీ డల్లెస్ తన చరమకాలంలో అవిధానం వాస్తవానికి విరుద్ధమైనదని గుర్తించవచ్చు గాక."

స్కాండినేవియా ద్వీపకల్పాన్ని బాల్టిక్ సముద్రప్రాంతాన్ని అణ్వస్త్రరహితమైన శాంతి మండలాలుగా రూపొందించాలని శ్రీ క్రుష్చేవ్ ప్రతిపాదించారు.

శ్రీ క్రుష్చేవ్ ఇంకా ఇలా చెప్పారు: "బాల్టిక్ సముద్ర ప్రాంతంలో శాంతి చిరస్థాయిగా నెలకొనేటట్లు చేయడానికి ఇతర దేశాలు చేసే సమంజసమైన ప్రతిపాదనలు అన్నిటినీ సోవియెట్ ప్రభుత్వం బలపరచుతుంది.

స్కాండినేవియా ద్వీపకల్పంలోను, బాల్టిక్ సముద్ర ప్రాంతంలోను అణ్వస్త్రాలు రాకెట్లులేని మండలం ఏర్పాటుచేసే ప్రతిపాదనను రష్యా సమర్థిస్తున్నది."

"ఈ ప్రాంతం యుద్ధరంగం కావడానికి అనుమతించరాగు అణ్వస్త్రాలు విదేశాల సైనిక స్థావరాలు లేని ప్రాంతంగా స్కాండినేవియా ద్వీపకల్పాన్ని రూపొందించడం ఆ ప్రాంతంలోని దేశాలకే క్షేమకరం.

"అహోహామూలంగా నార్వే, డెన్మార్క్ దేశాలు ఉత్తర అట్లాంటిక్ సంస్థలో చేరడం తటస్థించినది. ఇలా అన్నందుకు ఆ దేశాలు నన్ను అపార్థం చేసుకోనవని ఆశిస్తున్నాను.

"నిజానికి ఆ దేశాలకు, పశ్చిమజర్మనీ యుద్ధవాదుల ప్రతీకార వాంఛాపరుల నాయకత్వంక్రింద ఉన్న అట్లాంటిక్ సంస్థకు సంబంధం ఏమిటి?"

సమగ్ర ఆంధ్రవ్యాకరణము, నిఘంటువుల ప్రచురణ కృషి

ధనసహాయం కోసం ప్రభుత్వానికి కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు విజ్ఞప్తి

కాకినాడ, జూన్ 10: సజాతీయేతర భాషలతో తెలుగు భాషకుగల సాదృశ్యమును సాకల్యముగా నిరూపించే సమగ్రాంధ్ర వ్యాకరణం ప్రచురించడం, శ్రీ సూర్య రాయాంధ్ర నిఘంటువులోని ఉదాహరణ పద్యాలను తొలగించి పదపదార్థ భాషాభాగ వివేచనా మాత్రముగా కుదించి ముద్రించడంవంటి పనులకు ఆంధ్రసాహిత్య పరిషత్తుకు సాలుకు రు 10,000 సహాయంగా ప్రభుత్వం ఇవ్వడం అవసరమని పరిషత్తు 48 వ వార్షికోత్సవ నివేదికలో కార్యదర్శి శ్రీ దంటు భాస్కరరావు విజ్ఞప్తిచేశారు.

వేదపఠనం, గీర్వాణ వాణీ స్తవంతో పరిషత్తు 48 వ వార్షికోత్సవం ప్రారంభమైనది. సదస్యులకు ప్రధాన కార్యదర్శి శ్రీ దంటు భాస్కరరావు స్వాగతం చెప్పి నివేదిక చదివారు. 1911 మే లో ఈ పరిషత్తు ఏర్పడినది. ఆంధ్రభాషకు సమగ్ర నిఘంటువును రూపొందించడం పరిషత్తు ముఖ్యాశయం. పరిషత్తుభవనం నిర్మాణం సంగతిని నివేదికలో శ్రీ భాస్కరరావు ప్రస్తావించారు. ఇవాళ భవనంవల్ల పరిషత్తు పనులన్నీ సంతృప్తికరంగా చేయలేక పోతున్నదన్నారు. పరిషత్తు కార్యకలాపాలలో సహాయపడుతున్న వారందరికీ కృతజ్ఞతా చెప్పి విరివిగా ధనసహాయం చేయవలసినదిగా దాతలకూ ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు. పారిభాషిక కోశం తయారు చేయడం, ఆంధ్రదేశ చరిత్రనూ, ఆంధ్ర వాఙ్మయ చరిత్రనూ నిర్దుష్టంగా రచించి ప్రచురించడం, సంపత్సరానికి కనీసం ఆరు అముద్రిత గ్రంథాలు సేవా ప్రచురించడం ఈ పరిషత్తుల లక్ష్యాలని చెప్పారు.

తెలుగుభాషను పరిపుష్టం చేయడమే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ లక్ష్యమని సభను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవ రెడ్డి చెప్పారు. గ్రాంథిక వ్యావహారిక భాషల సమన్వయం అవసరమన్నారు.

శిష్టవ్యావహారికాన్ని కూడా గౌరవించడంఅవసరమని పరిషత్తుఅభ్యర్థుడు ఆస్థానకవి కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అన్నారు.

భాష విషయంలో పట్టుదలలు మాని సమన్వయం సాధించవలసినదిగా విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు విజ్ఞప్తి చేశారు. పిఠాపురంరాజా ప్రారంభించిన సూర్యరాయాంధ్ర నిఘంటువును పూర్తిచేసేందుకు కృషిచేయవలసినదిగా సాహిత్యవేత్తలకు విజ్ఞప్తి చేశారు. శ్రీ భాస్కరరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

పరీక్షలో తప్పిన విద్యార్థి ఆత్మహత్య

మార్కాపురంలో దుస్సంఘటన

మార్కాపురం, జూన్ 10: ప్రీయూనివర్సిటీ పరీక్ష ఫలితాలను వార్తాపత్రికలలో చూచి తన నంబరు లేనందున డి. సుబ్బరత్నం అనే విద్యార్థి విషం సేవించి ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోని ఒక బావిలో పడి ఆత్మహత్యచేసుకున్నాడు. సుబ్బరత్నం తెలివయినవాడు, పేదవాడు. పరీక్షా ఫలితాలు ప్రకటితమైన నాటినుంచీ కనుపించకుండా పోయినాడు. 3 రోజులతర్వాత శవం దొరికింది. కంభం డాక్టరు శవపరీక్షచేశారు. స్వ. వి.

మార్కెట్ ధరలు:

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 12: (శ్రీ కొత్తూరు సీతయ్యకుప్త, ఉప్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	కొ. 65/75
2 కొద్దుబియ్యం	59.00/61.00
3 అక్కుబియ్యం	63/64.50
4 19 నంబరు బియ్యం	60/63.50
5 కొట్టెబియ్యం	
11 తెల్లజొన్నలు	43.00/45.00
12 పసాతిజొన్నలు	36.00/36.75
13 పచ్చజొన్నలు	
14 పసుపు	70.00/88.00
20 శెనగలు	45.00/48.00
22 ఉల్లము	63/66
23 మిర్చి	155/268
24 చింతపండు	106/163
25 ఉల్లిగడ్డ	14/17
26 గోధుమలు	75/79
28 మక్కగోధుమలు	68/70
29 కుసుమలు	57.00/59.00
30 నువ్వులు	108
31 ఇలాతిపలుకు చిన్నది	70.75
32 ఇలాతిపలుకు పెద్దది	100/101
33 ఆముదాలు	64/65
34 పత్తిగింజలు	35/40.50
35 నూనె 12 శేర్లు	19
36 పిప్పరింటిపప్పు	90/92.00
37 చిన్నకందిపప్పు	78/85.00
38 నువ్వుపప్పు	75/78
39 పెసరపప్పు	84/85
40 శెనగపప్పు	55/56
41 పిరశెనగపప్పు	76.00
42 లంకపప్పు	66
43 ఇనిగూలు	142.50/157.50
44 ఇలాతికొయ	72

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాదు, జూన్ 12: శ్రీ పమురాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబరీ బజారు, హైదరాబాదు:

1 బంగారం	119.50
2. అశోకచిహ్నాలు	120
3. పవరసు	79.00
4. వెండి 100తులాలు	195.00
5. చిల్లరతులం	2.00

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, జూన్ 12:

పవరను (చిల్లరధర)	రు. 80-0-0
పట్టా బంగారం తులం	123-0-0
నూనా బంగారం	రు. 121-0-0
వెండిడిమ్మెలు రెడీ(100తు)	199-8-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	335

వేరుశెనగ నూనె
(500 పౌనుల బారువ 1 కి)
ముడాసు గిడ్డంగిపట్టు చిల్లరగా
ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ రూ. 373
(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేరుశెనగపప్పు
(531 పౌనుల బారువ 1-8)
(ఎండకొలపు వేరుశెనగపంట)
సుపీరియల్ రు. 196-197
బోల్డు 191/192

కొబ్బరినూనె
(37½ పౌనుల డబ్బా 1-8)
క్వీన్ యం. యస్. రూ 40.00
ఆర్గోస్ రూ 38.75
రాజా రూ 38.75

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 11:
జులై వాయిదా ధరలు ఈ విధి ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	34.80
ముగింపు ధర	34.78

మలబార్ ప్రాంతంలో పాఠశాలలు ప్రారంభం

త్రివేంద్రం, జూన్ 11: మలబారు ప్రాంతంలో 1550 ప్రైవేటుపాఠశాలల్లోను ఒక్క 75 పాఠశాలలు మినహాయించి తక్కిన అన్ని పాఠశాలలను యజమానులు తెరిచినట్లు ఇక్కడికి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

వేసంగి సెలవులు అయిపోయి, ఇప్పుడు ఈ పాఠశాలలు ప్రారంభం అవుతున్నవి. ఈ పాఠశాలల ప్రారంభం గురించి అధికారికంగా వెలువడిన ప్రకటన ప్రకారం కాలికట్టు ఉపజిల్లాలో 117 పాఠశాలల్లోను 17 పాఠశాలలు, వడకరా ప్రాంతంలో 870 పాఠశాలల్లోను 4 పాఠశాలలు, తాలిపరంబా ప్రాంతంలో 108 పాఠశాలల్లోను 4 పాఠశాలలు, కన్ననూరు ప్రాంతంలో 950 పాఠశాలల్లోను 46 పాఠశాలలు మాత్రం మూతపడి వున్నాయి.

పాలఘాటుజిల్లాలో రెండంటే రెండు పాఠశాలలు మాత్రమే తెరువలేదు.

ఇవ్వాళే ప్రారంభమైన పాఠశాలలకు 75% విద్యార్థులు హాజరైనారు. పాలఘాటుజిల్లాలో శాంతియుతమైన పికెటింగు ఒకటే రెండు చోట్లలో మాత్రం జరిగింది. ఇంతకన్నా వేరే సంఘటనలు ఏమీ జరగలేదు.

తెరవకుండా మూతపడివుంచి నపాఠశాలలు చాలాభాగం కళకళ్ బిర్చికి మరుజీవించినవి.

కాలికట్టు జిల్లాలో ఖోజికోడు, దక్షిణ వైనాడ్, క్విలాన్, బడకర తాలూకాలలోని 1100 స్కూళ్ళలోను 19 స్కూళ్లు మాత్రమే మూతపడి వున్నట్లు జిల్లా విద్యాధికారులు ప్రకటించారు. ఈ మూతపడిన 19 స్కూళ్ళలోను 17 స్కూళ్లు కళాశాలకు చెందినవి.

మలబారు ప్రాంతంలో 3949 పాఠశాలలు వున్నాయి. ఇందులో 2763 పాఠశాలలు మాత్రం ప్రైవేటు యజమానుల చేతుల్లో వున్నాయి.

కేరళలో పాఠశాలలకు తెరిచే తేదీని జూన్ 15 దాకా వాయిదా వేసి వున్నప్పటికి బక్రీద్ సెలవులను పురస్కరించుకుని మలబారు జిల్లాలో కొంచెం ముందుగానే తెరిచారు. ఇట్లా తెరవడానికి, కేరళ ప్రభుత్వం విద్యాసంస్థల్ని ఉపసంహరించుకు నేదాక పాఠశాలలను మూతపెట్టవలాని, విద్యార్థుల వ్యతిరేక కార్యాచరణ సంఘం మే నెలలో ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా వుంది.

తూర్పు యూరోప్‌కు భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం

హైదరాబాదు, జూన్ 12: లోక్‌సభ సభాపతి శ్రీ యం. అనంతశయనం అయ్యంగారి నాయకత్వమున పార్లమెంటరీ రాయబారవర్గం ఒకటి చెకోస్లేవేకియా, రుమేనియా, బల్గేరియా, పోలండ్, మాస్కోతో సహా తూర్పు యూరప్ దేశాలకు వెళుతున్నది. రాయబారవర్గం ఒక నెల రోజులపాటు యీ దేశాలలో పర్యటిస్తారు.

పదిమంది సభ్యులుగల యీరాయబారవర్గంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, మొపలి కంటి తిరుమలరావు, శ్రీ నారాయణ్ గోర్, శ్రీమతి ఇలాపాల్ చౌదరి, శ్రీమతి పుష్పలతా దాసు, శ్రీ గాజేశ్వరపటేల్, శ్రీ సి. డి. దేశపాండే, లోక్‌సభ కార్యదర్శి శ్రీ యం. యన్. కౌల్ వున్నారు. వీరు జులై 1 తేదీన ఢిల్లీ నుండి బయలుదేరి వెడతారు. చిత్రిల్సు నిమిత్తం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మరొక నెలరోజులు మాస్కోలో వుండవచ్చునుకుంటున్నారు.

పేక్ అబ్దుల్లాతో వినోబా భావే గోష్ఠి

జమ్ము, జూన్ 10: భూదానోద్

ఆంధ్ర స్కూల్ ఫైనల్ పరీక్ష ఫలితాలు

Hyderabad, June 13 — The following is the provisional list of Register numbers of the Secondary School Leaving Certificate holders who appeared for the Public Examination in March 1959 and are declared eligible for admission to courses of study of the Andhra and Sri Venkateswara Universities in the year 1959-60 and succeeding years. This provisional list is subject to final confirmation by the Universities.

ANDHRA UNIVERSITY AREA S.S.L.C. ELIGIBLE LIST

PRIVATE CANDIDATES REGULAR

SRIKAKULAM DISTRICT

7 8 10 15 to 17 20 21 24 27 32 33 37 to 41 47 49 50 53 57 60 66 70 75 77 80 86 88 89 97 100 105 110 116 124 129 146 148 156 164 167 170 172 to 174 191 195 and 197

VISAKHAPATNAM DISTRICT

210 16 28 30 33 34 39 40 42 44 46 56 59 to 64 68 80 94 95 301 06 17 19 20 25 29 32 33 56 58 59 65 78 83 87 94 402 03 05 08 11 14 15 20 24 27 32 33 42 49 57 59 64 81 89 90 93 99 501 25 29 30 33 34 37 39 41 548

EAST GODAVARI DISTRICT

556 57 60 67 71 76 78 86 89 91 600 to 02 05 12 15 16 21 24 27 33 34 37 46 48 51 59 71 78 83 86 98 702 05 09 15 26 30 32 39 40 42 43 56 59 75 76 80 84 90 95 97 99 801 08 09 14 21 24 28 31 46 47 49 51 52 62 64 66 68 72 to 74 78 86 97 98 901 04 05 14 16 17 19 to 21 29 32 40 46 48 50 79 82 86 92 97 99 1004 07 09 20 24 26 28 39 44 45 63 69 81 82 84 85 90 91 95 1100 and 1113

WEST GODAVARI DISTRICT

1130 38 41 42 45 47 49 60 64 66 81 87 90 92 93 1205 10 19 20 28 to 31 33 34 38 45 53 59 to 61 64 74 to 76 92 93 95 98 1300 08 10 16 17 19 20 22 32 33 37 43 44 48 50 54 60 61 67 to 69 78 86 89 90 93 94 99 1401 02 12 18 24 28 and 1429

KRISHNA DISTRICT

1851 54 to 57 60 65 68 and 1872.

GUNTUR DISTRICT

2066 68 72 73 77 to 79 85 92 94 97 *2100 01 04 08 09 11 17 21 to 23 28* 49 55 56 58 60 63 65 66 77 83 89 93 94 97 2200 05 08 09 13 17 24 25 31 36 39 46 49 50 57 63 70 71 2282 84 85 93 96 2300 05 19 26 27 33 42 47 48 56 70 73 81 83 89 93 97 2403 05 to 07 11 13 14 16 18 24 27 31 33 34 36 39 46 51 54 63 to 65 71 72 73 76 to 80 85 87 93 95 2503 05 08 09 11 to 13 39 47 48 50 56 60 61 64 68 70 73 74 76 85 88 89 96 99 2500 03 09 15 16 19 27 31 33 39 58 61 66 68 69 72 74 76 78 79 80 83 89 and 2692.

PRIVATE CANDIDATES

TEACHERS

SRIKAKULAM DISTRICT

3582 88 91 93 94 96 99 and 3628

VISAKHAPATNAM DISTRICT

3663 only

EAST GODAVARI DISTRICT

3674 89 3701 3717 20 and 3745.

WEST GODAVARI DISTRICT—*Nil*

KRISHNA DISTRICT

3787 and 3802

GUNTUR DISTRICT

3828 57 74 and 3886.

SCHOOL CANDIDATES

SRIKAKULAM DISTRICT

4088 92 to 94 97 4100 02 04 05 13 to 15 and 4116.

4141 45 46 48 and 4149.

4157 to 61 63 65 66 68 70 72 74 79 80 82 83 85 and 4186.

4205 08 to 10 12 15 16 and 4217.

4246 47 49 to 51 53 to 55 57 to 61 63 to 65 and 4267

4274 to 78 80 82 83 89 92 to 94 96 97 99 to 4301 08 09 11 12 15 16 30 31 and 4333.

4342 43 45 47 49 to 51 53 54 57 to 59 61 62 64 65 67 to 69 71 and 4372.

4385 86 89 90 92 95 96 and 4397

4399 4400 02 03 05 06 11 16 to 18 21 22 32 37 43 46 49 50 53 54 63 65 69 70 72 74 83 92 93 96 4511 12 15 16 27 28 33 35 36 38 46 49 50 52 54 57 68 85 86 4614 15 16 18 20 23 and 4627

4664 to 66 68 70 to 72 74 75 77 79 to 82 84 to 91 94 to 700 and 4701.

4721 24 26 29 35 36 and 4738.

4746 47 51 to 60 and 4761.

4770 to 75 and 4777.

4785 87 91 92 94 99 and 4800.

4805 08 11 12 15 18 to 21 25 27 28 34 to 37 41 43 46 47 49 50 53 54 56 to 59 62 65 67 70 72 to 74 and 4877.

4878 to 81 4883 86 89 4903 05 to 07 10 12 to 16 18 to 21 24 to 27 29 30 31 36 40 42 to 44 46 to 49 52 54 55 70 to 73 75 77 to 80 82 83 86 to 88 91 96 98 to 5002

5004 06 to 11 13 14 17 18 19 27 29 31 33 47 48 50 51 53 56 61 65 67 68 78 83 to 87 90 92 93 95 97 5109 11 to 13 15 17 21 23 25 42 43 45 to 47 54 66 to 68 71 74 89 93 94 5203 to 05 09 11 31 35 36 38 41 to 43 49 54 55 57 61 62 65 to 68 70 72 75 to 78 80 81 83 84 86 87 5306 10 11 15 to 18 23 25 29 to 35 37 39 41 42 45 68 70 to 72 74 75 76 78 80 to 83 89 5441 to 43 47 to 53 55 56 58 60 61 63 65 68 to 70 73 75 to 77 79 85 90 to 93 95 99 5503 04 08 11 15 17 18 25 26 45 46 49 50 59 to 61 68 72 73 77 82 97 to 5603 05 06 10 13 15 16 18 20 22 23 25 29 33 36 38 41 44 50 52 53 55 57 60 62 64 68 69 72 to 74 75 87 5700 02 33 to 37 38 43 45 to 47 49 to 51 53 55 60 63 64 70 72 76 82 87 97 5800 04 05 08 to 10 13 14 30 32 34 to 37 42 44 46 47 52 54 56 60.

VISAKHAPATNAM DISTRICT

5877 82 84 83 91 94 98 to 5904 06 07 12 16 18 20 24 27 41 42 45 46 48 50 51 56 to 60 62 63 65 66 68 to 70 72 73 76 80 81 83 84 91 92 95 98 6000 02 07 10 to 12 14 21 22 24 to 28 30 31 33 36 to 39 43 to 45 48 50 to 52 56 58 to 62 65 66 67 77 79 82 86 87 89 90 93 to 99 6101 to 05 07 08 11 13 16 to 18 20 to 22 24 to 34 36 37 39 to 46 48 to 51 52 53 56 61 64 70 72 81 84 6211 24 49 51 54 55 57 to 63 66 67 69 to 73 78 79 80-A 82 84 to 87 89 91 to 93 96 98 to 6300 02-A 03 19 21 22 24 26 29 31 75 76 78 80 83 84 87 to 89 94 95 97 99 6402 22 25 27 52 53 66 68 90 96 97 6502 04 07 15 16 26 27 31 35 36 38 39 41 to 43 45 55 56 57 63 to 65 67 73 75 77 84 88 90 to 92 95 96 6601 03 32 38 to 40 44 45 46 48 to 73 76 to 97 99 to 6711 13 15 16 20 to 22 24 25 27 31 35 36 37 45 47 48 52 53 57 63 68 69 71 to 74 82 83 84 85 87 89 to 92 94 6800 01 10 11 12 17 to 19 23 26 27 29 31 33 36 38 to 43 48 50 to 52 56 59 60 65 to 67 71 72 75 77 78 84 88 6901 to 05 07 08 10 12 13 15 18 to 21 23 25 to 35 39 41 68 69 71 74 75 77 84 to 87 90 to 92 94 95 98

7007 09 11 13 16 17 20 24 26 29 31 33 to 35 43 46 49 50 53 56 61 62 93 96 99 7102 16 22 25 28 29 42 43 48 to 51 52 59 68 74 77 80 82 84 91 92 96 7200 02 06 14 to 16 18 to 20 21 28 33 34 36 38 40 41 42 47 48 53 54 56 62 to 64 69 71 72 74 79 84 87 88 91 93 97 99 7301 05 19 21 29 32 44 46 50 to 55 58 to 60 62 to 64 68 77 80 86 89 to 91 97 7400 03 04 09 21 22 23 26 29 30 32 36 50 54 55 60 to 63 68 69 72 78 85 97 7503 to 06 11 14 23 26 30 36 37 38 40 41 47 53 to 55 60 64 to 68 69 77 to 80 85 86 88 7606 07 20 23 to 25 27 29 30 33 34 36 40 42 44 45 46 50 52 54 55 57 58 60 62 to 67 73 74 76 79 80 7707 09 11 17 to 19 21 23 24 28 29 32 34 37

EAST GODAVARY

7738 53 55 to 58 60 to 62 68 71 72 76 77 79 83 84 89 95 98 7800 03 05 07 to 09 12 to 14 17 to 19 21 to 23 26 28 30 33 to 35 37 41 46 48 51 53 55 59 63 66 67 70 73 to 75 79 81 82 8486 87 89 97 to 99 7904 06 to 08 10 to 12 14 16 20 21 25 to 27 29 37 40 64 67 68 70 73 74 75 79 82 to 84 89 90 94 97 7998.

8000 to 04 06 08 09 10 19 24 26 29 30 32 33 36 37 39 to 43 45 46 49 51 54 56 57 58 67 70 78 to 80 82 87 88 92 93 95 98 8100 03 07 09 10 16 23 27 31 to 34 36 43 53 54 57 59 61 63 to 69 71 73 to 76 79 81 83 to 85 88 90 to 93 95 8210 14 to 16 18 22 25 38 43 47 50 to 53 58 61 63 66 72 75 81 to 92 94 96 98 to 8300 02 03 06 08 to 12 14 15 17 to 24 27 to 29 31 32 34 35 40 47 49 51 53 55 56 58 60 to 62 64 65 68 69 72 74 78 to 80 81 88 90 91 93 95 99 8415 16 26 36 to 40 43 to 49 51 57 58 60 62 64 65 75 87 90 95 99 8501 02 05 to 09 11 to 14 16 to 18 23 25 26 30 31 33 to 35 37 38 43 47 51 53 54 58 62 66 to 70 72 to 75 77 81 82 91 93 96 99 8601 03 04 07 08 12 18 19 22 26 28 31 34 to 36 44 51 53 66 68 70 73 75 79 80 86 88 90 to 95 97 8707 08 10 12 15 20 27 30 31 33 34 36 to 38 41 45 to 47 50 54 56 to 58 66 to 68 78 83 to 85 89 94 8803 04 15 27 30 44 48 49 59 60 62 86 88 90 95 96 8900 04 05 07 13 18 23 26 31 36 37 41 42 48 to 50 53 54 64 66 71 73 74 76 to 78 80 82 90 to 92 94 and 9000

9002 11 13 16 to 18 19 23 25 28 31 32 35 40 44 to 46 48 55 61 68 72 79 82 88 89 91 to 95 96 9104 06 08 12 to 14 16 21 23 25 36 39 42 44 45 48 50 to 53 55 61 63 65 to 68 72 to 75 77 81 to 83 87 96 98 9206 16 19 21 23 24 32 34 to 36 38 39 44 51 52 54 to 56 58 60 61 63 65 66 68 70 71 73 74 76 78 86 88 90 91 93 to 97 9302 to 14 16 18 20 22 23 25 to 27 30 33 to 37 40 45 46 59 65 70 71 74 77 to 81 83 to 86 88 90 to 95 97 to 9401 03 04 05 28 to 30 41 to 44 47 50 to 52 53 69 to 72 76 to 80 85 89 to 93 95 96 99 9502 04 07 10 11 14 15 17 18 20 22 to 24 26 27 29 37 39 41 to 43 47 49 50 to 53 55 to 58 60 62 64 66 to 68 70 71 73 to 75 77 84 85 87 91 to 93 97 9605 to 08 09 43 50 52 53 58 61 63 68 to 70 79 81 83 85 88 90 93 9707 13 18 29 to 32 33 59 61 64 66 69 71 73 to 75 77 82 83 86 87 9803 05 06 11 16 19 20 22 23 25 26 28 31 to 34 36 to 43 45 to 49 51 52 54 to 58 62 to 64 67 69 71 to 77 79 80 88 to 91 94 96 to 98 9901 04 to 06 08 10 15 16 18 19 22 24 26 28 32 33 37 40 41 44 45 48 to 50 54 to 56 58 60 to 64 66 to 68 69 83 86 88 89 91 to 10000

